

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





శనివారం, మే 30, 2026 పేజీలు :6


# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

## మంత్రి జూపల్లి కృష్ణారావు



కొల్లాపూర్ మీ 29 ప్రజా జ్యోతి
నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం పట్టణ కేంద్రాలలో ఉన్న మార్కెట్ కమిటీ యార్డులలో తడిసిన ధాన్యాన్ని తెలంగాణ ప్రభుత్వ కొనుగోలు చేస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు వివరించారు.రైతులు ఆరు నెలలు కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలుకు మార్కెట్ యార్డ్ కేంద్రాలకు తీసుక వస్తే మార్కెట్ యార్డ్ లో కొనుగోలు చేయకుండా రైతులను అధికారులు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు అన్న వాదన. రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు అన్న విషయాన్ని తెలుసుకున్న మంత్రి జూపల్లి నియోజకవర్గంలో ఉన్న అన్ని

# దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మాణం

## రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య , క్రీడలు – యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి




నారాయణపేట ప్రతినిధి
మే 29 ప్రజా జ్యోతి

దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మాణం అవుతుందని, నేటి విద్యార్థులే రేపటి పౌరులు, శాస్త్రవేత్తలు,దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సృష్టికర్తలని విద్య అనేది ఒక దేశానికి పునాది తరగతి గదిలో పిల్లలకు అందించే నాణ్యమైన విద్య, నైతిక విలువలు, సాంకేతిక

# జనగణన ప్రక్రియను వేగవంతం చేయాలి

-కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- భూభారతి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు
-పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు

గద్వాల మే 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జనగణన--2027లో భాగంగా ఈ ఏడాది చేపట్టిన ఇంటి గణన ప్రక్రియను జూన్ 9వ,తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో




# జనగణన ప్రక్రియను కచ్చితంగా నిర్వహించాలి

-భూ భారతి,మ్యూటేషన్ కేసుల పరిష్కారంపై అధికారులకు దిశానిర్దేశం
-సంక్షేమ పథకాల అమలులో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి,
-రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి
-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్





# చేనేత మగ్గాలను పరిశీలించిన కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి మే 29 ప్రజా జ్యోతి
నారాయణ పేట జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ వీధిలో గల చేనేత సహకార సంఘం (లిమిటెడ్ ) కార్యాలయంలో చేనేతే మగ్గాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పరిశీలించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు ఏ విధంగా మగ్గాలను నేస్తున్నారు ? వారికి రోజువారీ కూలీ ఎంత చెల్లిస్తున్నారని చేనేత జౌళి శాఖ అధికారి

## దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మాణం

పరిజ్ఞానం దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య , క్రీడలు – యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్స్ లో శుక్రవారం పీ ఆర్ టీ యూ టీ ఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థి విద్యార్థులకు ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవం, అలాగే వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలల హెచ్ ఎం లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పీఆర్టియూ జిల్లా శాఖ ఏర్పాటు చేసిన ఈ ప్రతిభా అవార్డుల కార్యక్రమం విద్యార్థులతో పోటీ తత్వాన్ని పెంచుతుందని, అవార్డు తీసుకోవాలని వారిలో కసి పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వాళ్లే ఉన్నత స్థాయికి ఎదిగారని, తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్ళలో కాకుండా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి అని మంత్రి సూచించారు. ప్రభుత్వ బడులు సిరులు అని, ప్రభుత్వ ఉపాధ్యాయులు మనకు ఒక వరం అని మంత్రి అభివర్ణించారు. ప్రభుత్వ పాఠశాల విద్యాబోధన లో మన కష్టం , చెమట బీదరికం ఉంటాయన్నారు. ప్రభుత్వ పాఠశాల లో చదువుకున్న వాళ్ళకి భవిష్యత్తులో తాను చదువుకున్న బడికి, ఉన్న ఊరికి ఏదైనా చేయాలనే తపన ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం మన అందరి బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రం వ్యాప్తంగా పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మన జిల్లా 19 వ స్థానం నుంచి 14 కి ఎగబాకిందని, భవిష్యత్తులో 1 వ స్థానానికి చేరుకోవాలని మంత్రి ఆకాక్షించారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు స్వయంగా తన నిధులు 25 లక్షలతో డిజిటలైజ్డ్ యానిమేషన్ కార్యక్రమాన్ని మక్తల్ లో ప్రవేశ పెట్టినట్లు మంత్రి తెలిపారు. ఇప్పుడు ప్రతిభా అవార్డులు అందుకున్న విద్యార్థుల ఫోటోలతో ఆయా ప్రభుత్వ పాఠశాలల బయట ఫ్లెక్సీలు పెడితే మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా ఉంటాయని, ఫ్లెక్సీలు తప్పక పెట్టాలని మంత్రి సూచన ప్రాయంగా తెలిపారు. విద్యారులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటాలని సూచించారు. మైదానంలో ఎన్నిసార్లు ఓడినా మళ్ళీ గెలవాలనే కసి ఉంటుందని ఆయన తెలిపారు. విద్యార్థులకు పదో తరగతి తర్వాత వచ్చే ఇంటర్ మీడియట్ చాలా కీలకం అని, పదో తరగతి తర్వాత తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల మాట వింటే 6 సంవత్సరాల్లో ఉన్నత స్థాయిలో ఉంటారని, ఇంటర్ మీడియట్ ఒక టర్నింగ్ పాయింట్ అని మంత్రి తెలిపారు. ఉపాధ్యాయులు ఒత్తిడిలో ఉండరాదని,
ప్రభుత్వం ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పించిందని, ఉపాధ్యాయుల కోరికలు న్యాయ బద్ధమైనవి, ప్రతి అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన తెలిపారు. మన జిల్లాకు చెందిన నాయకుడే సీఎంగా ఉన్నారని, విద్యా శాఖ కూడా ముఖ్యమంత్రి వద్దనే ఉందని, ఉపాధ్యాయులు ప్రస్తావించిన విద్యా శాఖ సమస్యలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డి తో చర్చిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మక్తల్ – నారాయణ పేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తయితే లక్షా 20 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని, తద్వారా ఆర్థిక స్థితిగతులు మెరుగుపడి, విద్యావ్యవస్త బాగు పడుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పింగళి
శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అవార్డులు అందుకున్న విద్యార్థులు భవిష్యత్తు లోనూ ఇలాగే ఉత్తమ ప్రతిభ చాటాలని సూచించారు. మెరుగైన సమాజ నిర్మాణం బావి భారత పౌరులపై ఉందన్నారు. పదో తరగతి వరకు అన్ని సబ్జెక్టులు చదివారని, ఇప్పుడు మీకు నచ్చిన సబ్జెక్టు ఎంచుకుని కష్టపడి చదివి పుట్టిన ఉరికి, జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం విద్యాశాఖ కు అన్ని రకాలుగా సహకారం అందిస్తోందని, విద్యా శాఖను తన వద్దే ఉంచుకుని విప్లవాత్మక మార్పులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుడుతున్నారని చెప్పారు. విద్యా శాఖ పట్ల సీఎం కు ఎంత శ్రద్ధ ఉందో అర్థం అవుతుందన్నారు. యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం, పాఠశాలల్లో ఉదయం అల్పాహారం అమలు చేయబోతున్నారని ఎమ్మెల్సీ తెలిపారు. జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షా ఫలితాలతో పాటు ఎఫ్.ఎల్. ఎన్, ఎస్.ఈ.ఆర్.టి లో మన జిల్లా ర్యాంకు సాధించడం గొప్ప విషయం అన్నారు. అత్యధిక మార్కులు సాధించిన వారిలో ముగ్గురు అమ్మాయిలే అని, జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల కంటే ఎక్కువగా ఉండటం అభినందనీయం అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఎన్ రోల్ మెంట్ పెంచి వచ్చే విద్యా సంవత్సరం ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు మనమంతా కృషి చేద్దాం అన్నారు. విద్యా శాఖ లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని, ప్రభుత్వం కల్పిస్తున్న కొత్త కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రతీ విద్యార్థిలో ఒక కళ ఉంటుందనీ, దానిని ఉపాధ్యాయులు గుర్తించి విద్యార్థులకు దిశా నిర్దేశం చేయాలని, ఉపాధ్యాయులే మార్గ దర్శకులని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన విద్యతోనే సాధ్యం అవుతుందని ఆమె స్పష్టం చేశారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు మంత్రి, ఎమ్మెల్సీ, కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభా అవార్డులను ప్రధానం చేశారు. పీ అర్ టీ యూ జిల్లా అధ్యక్షుడు యాదగిరి జనార్దన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పుర చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, పీఆర్ టి యూ రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి , ఏం ఈవోలు, సెక్టోరల్ అధికారులు విద్యా సాగర్, శ్రీనివాస్, నాగార్జున రెడ్డి, రాజేంద్ర కుమార్, హెచ్ ఎం లు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత మగ్గాలను పరిశీలించిన కలెక్టర్

బాబును అడిగి తెలుసుకున్నారు. మగ్గం పై ఓ చేనేత కార్మికురాలు నేస్తున్న కాటన్ చీరను ఆమె పరిశీలించారు. చేనేత కార్మికుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లాలో ఉన్నటువంటి మొత్తం సంఘాలకు,చేనేత కార్మికులకు ప్రభుత్వం ద్వారా ఏ ఏ పథకాలు అమలు జరుగుతున్నాయని ఏ డీ ని ప్రశ్నించగా నేతన్న పొదుపు, నేతన్న భద్రత, నేతన్న భరోసా, క్లస్టర్ డెవలప్మెంట్ స్కీములు ,క్యాష్ క్రెడిట్, వ్యక్తిగత రుణాల మాఫీ చేనేత కార్మికులకు వర్తిస్తుందని ఏ డీ బాబు కలెక్టర్ కు వివరించారు. నేత కార్మికులు చేతితో నేసిన నారాయణపేట కాటన్ చీరను జిల్లా కలెక్టర్ కొనుగోలు చేశారు.

## చిన్నారుల మెదడు అభివృద్ధి, మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం

గద్వాల మే 29(ప్రజా జ్యోతి):"ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహిళా వారోత్సవాల సందర్భంగా "బలమైన బాల్యానికి వెయ్యి మెట్లు–బిడ్డ తొలి దశలో మెదడు అభివృద్ధిని ప్రభావితం చేసే అంశాలు"తో పాటు పోష్ చట్టం--2013,షి బాక్స్ పోర్టల్‌పై మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పుల్లూరులోని దొడ్ల డైరీ ప్రైవేట్ లిమిటెడ్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చిన్నారుల జీవితంలో తొలి ఐదు సంవత్సరాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఈ దశలో పిల్లల మెదడు వేగంగా అభివృద్ధి చెందుతుందని,కుటుంబ వాతావరణం, తల్లిదండ్రుల ప్రేమ,పోషకాహారం,ఆరోగ్య సంరక్షణ,ఆటలు,ప్రోత్సాహం వంటి అంశాలు పిల్లల మానసిక,శారీరక,భావోద్వేగ వికాసంపై ప్రభావం చూపుతాయని వివరించారు.బిడ్డ పుట్టిన తర్వాత తొలి రెండు సంవత్సరాల్లో మెదడు అభివృద్ధి అత్యంత వేగంగా జరుగుతుందని,ఈ సమయంలో సరైన పోషకాహారం,తల్లిపాలు,ప్రేమాభిమానాలు, సానుకూల వాతావరణం కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు.నిర్లక్ష్యం,హింస, భయం,ఒత్తిడి వంటి ప్రతికూల పరిస్థితులు చిన్నారుల మెదడు అభివృద్ధిపై దుష్ప్రభావం చూపుతాయని హెచ్చరించారు.పిల్లలతో సానుకూల సంభాషణ,ఆటలు, కథలు చెప్పడం,ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా వారి అభివృద్ధిని మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు.అనంతరం ఉద్యోగ స్థలాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం,పరిష్కారానికి సంబంధించిన పోష్ చట్టం--2013 ముఖ్య నిబంధనలను వివరించారు.మహిళలకు సురక్షితమైన,గౌరవప్రదమైన మరియు వేధింపుల రహిత ఉద్యోగ వాతావరణం కల్పించడం ప్రతి సంస్థ బాధ్యత అని తెలిపారు.సంస్థల్లో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఏర్పాటు,మహిళా ఉద్యోగుల ఫిర్యాదులను గోప్యంగా స్వీకరించడం,వేధింపులపై తక్షణ చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన షి బాక్స్ పోర్టల్ ద్వారా మహిళలు ఉద్యోగ స్థలాల్లో ఎదుర్కొనే లైంగిక వేధింపులపై ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు నమోదు చేసుకునే విధానాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో దొడ్ల డైరీ హెచ్‌ఆర్ మేనేజర్ సూర్యప్రకాశ్,డీసీపీఓ నరసింహ,డీహెచ్‌డబ్ల్యూ,ఫైనాన్షియల్ లిటరసీ కోఆర్డినేటర్ నాగరాజు,ఉద్యోగులు,కార్మికులు,దొడ్ల డైరీ సిబ్బంది పాల్గొన్నారు.



## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

మార్కెట్ యార్డులలో అధికారులపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు తెచ్చిన ధాన్యానికి సరైన వసతులు కల్పించక ముందు జాగ్రత్తగా రైతులకు అధికారులు కవర్లు ఏర్పాటు చేయలేక అకాల వర్షాలకు ధాన్యము తడిచిపోయింది, తడిచిన ధాన్యాన్ని రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేస్తారా లేదా అనే భ్రమలో ఉన్న క్రమంలో తక్షణమే మంత్రి జూపల్లి కృష్ణారావు మార్కెట్ యార్డులోకి వెళ్లి తడిచిన ధాన్యాన్ని పరిశీలించి గోనె సంచుల బస్తాలకు ధాన్యాన్ని నింపి రైస్ మిల్లు గోదాములకు తరలించారు.
అనుకోకుండా ప్రకృతి వరుణదేవుడు శివతాండవం చేసినందున నష్టానికి ఎవరి బాధ్యులు. అయినా ప్రభుత్వము రైతుల దగ్గర నుండి ధాన్యాన్ని కొనుగోలు చేస్తేనే ఉన్నది. ప్రజా పాలన ప్రభుత్వం పైన బురద చెల్లె ప్రయత్నాలు చేస్తున్న ప్రతిపక్ష పార్టీకి నేను ఒకటే చెబుతున్నా. మీరు పేపర్లో ఫోటోలు పూజలు ఇచ్చి రైతులను రెచ్చగొట్టే విధంగా చేస్తున్నారు,కానీ ఇక్కడ రైతులు గమనించాలి మా ప్రభుత్వం నిదానమైన మీకు అండదండగా ఉండి తడిసిన ధాన్యం కూడా తక్షణమే కొనుగోలు చేస్తుంది. ఎవరో చెప్పినా మాటలు రైతులు నమ్మకండి.
కొల్లాపూర్ నియోజక వర్గం ఎమ్మెల్యే మంత్రి జూపల్లి కృష్ణారావు నియోజకవర్గంలో ఉన్న అన్ని గోదాములలో ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు మంత్రి వివరించారు, నియోజకవర్గం లో ఉన్న అన్ని మార్కెట్ యార్డులో తడిచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ధాన్యాన్ని కొనుగోలు చేయని ఎడల అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని పై అధికారులకు సూచనలు ఇచ్చారు.

## జనగణన ప్రక్రియను వేగవంతం చేయాలి

కలెక్టర్ మాట్లాడారు. జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారు 2.18 లక్షల ఇళ్లు ఉండగా, ఇప్పటివరకు ఎన్యుమరేటర్లు దాదాపు1.79 లక్షల ఇళ్ల గణన పూర్తి చేశారని తెలిపారు. మిగిలిన ప్రక్రియను వేగవంతం చేసి జిల్లాలో 95 శాతానికి పైగా హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.చార్జ్ అధికారులుగా ఉన్న తహసీల్దారులు తమ పరిధిలోని సూపర్వైజర్లు,ఎన్యుమరేటర్లతో తరచూ సమన్వయం చేసుకుంటూ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.భూభారతి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని,భూ సంబంధిత సమస్యలను అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పరిష్కారం చూపాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్,ఆర్డీవో శ్రీనివాసరావు,పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారి స్వామి కుమార్,మేనేజర్ విమల,కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## జనగణన ప్రక్రియను కచ్చితంగా నిర్వహించాలి

నాగర్ కర్నూల్ : మే 29(ప్రజా జ్యోతి)
జనగణన ప్రక్రియను కచ్చితంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అదనపు కలెక్టర్ అమరేందర్‌తో కలిసి కలిసి ఆర్డీవోలు,తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రెవెన్యూ శాఖ అంశాలు,భూ భారతి, వరి--మొక్కజొన్న ధాన్యం కొనుగోలు,రవాణా సదుపాయాలు,జనగణన,కొత్త రేషన్ కార్డులు, షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి,తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మొక్కజొన్న,ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకొని కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు వేగంగా తరలించేందుకు చర్యలు చేపట్టాలని,రవాణా వాహనాల కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి గన్ని బ్యాగులు, లారీలు ముందుగానే అందుబాటులో ఉంచాలని ధాన్యం నిల్వలలో ఆలస్యం జరిగితే రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందని,ప్రతి కొనుగోలు కేంద్రంలోని నిల్వ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఎక్కడైనా తడిసిన వరి ధాన్యం ఉన్నట్లయితే వెంటనే సమాచారం అందించాలని జిల్లాలో కొనసాగుతున్న తొలి విడత ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సంబంధించిన జనగణన ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం అధికారులదేనని అన్నారు షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి,మీసేవ ద్వారా వచ్చే దరఖాస్తులను వేగంగా పూర్తి చేసి సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని గ్రామ స్థాయిలో రెవెన్యూ సిబ్బంది సమర్థవంతంగా పనిచేసి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,ప్రభుత్వ కార్యక్రమాల అమలులో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని,కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులను వేగవంతంగా పూర్తి చేయాలని,అర్హులైన కుటుంబానికి సమయానికి రేషన్ కార్డులు అందేలా చర్యలు చేపట్టాలని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని,ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా పారదర్శకంగా సేవలు అందించాలని ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్,రెవెన్యూ అధికారులు, ఆర్డీవోలు,తహసీల్దార్లు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ఎస్ రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన పదో వార్డు కౌన్సిలర్

**కొల్లాపూర్ మే 29 ప్రజా జ్యోతి**

సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కును అందచేసిన కౌన్సిలర్ బోరెల్లి మహేష్.

కొల్లాపూర్ మున్సిపాలిటి పరిధిలోని 10వ వార్డుకు చెందిన పుట్ట మద్దిలేటి గౌడ్ కుమారుడు పుట్ట మహేష్ గౌడ్కి మంజూరైన సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కును గురువారం రోజు తన సొంత నివాసానికి వెళ్లి వారికి సీఎం రిలీఫ్ ఫండు చెక్కును అందచేసిన పదోవ వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిజ్జ రమేష్ ,దొడ్డి వీరస్వామి. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కౌన్సిలర్ బోరెల్లి మహేష్ తెలిపారు.సీఎం.రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేసినందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పుట్ట మద్దిలేటి గౌడ్ ,పుట్టి రేణుక దంపతులు

మంత్రి జూపల్లి కృష్ణారావు సహాయ సహకారాలతో 10వ వార్డు అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నామని,వార్డుల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు,సైడ్ కాలువలు , సి.సి రోడ్లు మంజూరు చేసుకొని పనులు జరుగుతున్నాయని



ఇంకా పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపామని కౌన్సిలర్ గారు ఈ సందర్భంగాతెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు క్రాంతి వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బడి మానేసిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## -జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ : మే 29(ప్రజా జ్యోతి)**

జిల్లాలో బడి వయస్సులో ఉన్న ప్రతి పిల్లవాడు విద్యకు దూరం కాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ భవనం మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సమీక్ష నిర్వహించి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లల గుర్తింపు,నమోదులో ఎలాంటి లోపాలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మండల మరియు గ్రామ స్థాయి విద్యాశాఖ సిబ్బంది సమన్వయంతో ఇంటింటి సర్వేలను మరింత సమర్థవంతంగా నిర్వహిం పాఠశాలకు మధ్యలో మానేసిన పిల్లలను వెంటనే గుర్తించి, వారికి వయస్సుకు తగిన తరగతుల్లో ప్రవేశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని బడి ఈడు

పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలల్లో చేరేలా చూడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎవరు కూడా విద్యకు దూరం కాకూడదని,ప్రత్యేకంగా వలస కుటుంబాలు,ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలపై మరింత దృష్టి పెట్టాలని పాఠశాలల్లో ప్రవేశ ప్రక్రియ సులభతరం చేయడం,అవసరమైన పత్రాల సేకరణలో సహకారం అందించడం, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. అదేవిధంగా మధ్యలో



చదువు మానేసిన పిల్లల్ని తిరిగి బడిలోకి తీసుకురావడానికి పునఃప్రవేశ కార్యక్రమాలను చేపట్టి విద్యాధికారులు ప్రతి మండలంలో నమోదైన వివరాలను క్రమం తప్పకుండా సమీక్షించి,లక్ష్య సాధన దిశగా పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల యందు నమోదు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు,అధికారులు సమష్టిగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్,ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ,సెక్టోరియల్ అధికారులు ఉన్నారు.

# ఓటరు జాబితాల సవరణకు జిల్లా యంత్రాంగం సిద్ధం

## -డూప్లికేట్ ఓటర్లపై ప్రత్యేక పరిశీలన
## -అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటరు నమోదు
## -జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ : మే 29 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ జిల్లాలో జూన్ 15 నుండి నిర్వహించే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు.శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి హైద్రాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో నాగర్ కర్నూల్ జిల్లా నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ జిల్లాలో చేపట్టనున్న ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణపై రాష్ట్ర ఎన్నికల అధికారులకు కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ ఎన్నికల జాబితాల ఖచ్చితత్వం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎంతో కీలకమని జిల్లాలో అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాల సవరణ ప్రక్రియలో లోపాలు లేకుండా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వేలను కచ్చితంగా నిర్వహించేందుకు బి.ఎల్.ఓ లు సూపర్వైజర్లకు ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు చేపట్టిందని కొత్త ఓటర్ల నమోదు,చిరునామా మార్పులు,మరణించిన, వలస వెళ్లిన ఓటర్ల పేర్ల తొలగింపు,డూప్లికేట్ నమోదుల పరిశీలన వంటి అంశాలను అత్యంత జాగ్రత్తగా పరిశీలించి ఇంటింటి సర్వే ప్రక్రియను కచ్చితత్వంతో నిర్వహించి,కొత్త ఓటర్ల నమోదు,

చిరునామా మార్పులు,మరణించిన వలస వెళ్లిన ఓటర్ల వివరాల నవీకరణను సమయపాలనతో పూర్తి చేసి ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు.ప్రజలకు ఎన్నికల నమోదు ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నామని,ఎన్నికల సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా,ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను,అభ్యంతరాలను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని,సర్ పై వచ్చే ప్రతి దరఖాస్తును నిబంధన ప్రకారం పరిశీలించి సమయపాలనతో పరిష్కరించేలా చర్యలుంటాయని,జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అమరేందర్,ఆర్డివోలు సురేష్ బాబు,బన్సిలాల్,యాదగిరి,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవి కుమార్,తహశీల్దార్లు , ఈఆర్ఓలు,ఏఈఆర్ఓ లు,డీటీ లు సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



# రాంనగర్ 13వ వార్డులో ఉచిత మెడికల్ క్యాంపు



**వనపర్తి, మే 29 (ప్రజాజ్యోతి):**

వనపర్తి పట్టణంలోని రాంనగర్ 13వ వార్డు ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ముఖ్యంగా షుగర్, బీపీ సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రత్యేకంగా ఎక్స్రే పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 100 మంది ప్రజలు పాల్గొని సేవలను వినియోగించుకున్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు బొడ్డుపల్లి పరుశురాం, టీబీ సూపర్వైజర్ రమాదేవి, ఎక్స్రే టెక్నీషియన్ ఎం.డి. వహీద్, హెల్త్ అసిస్టెంట్లు జె. గోవిందరావు, జి. శాంతిభూషణ్, ఏఎన్ఎం శివపార్వతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాంపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**నర్వ మే 29 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం నర్వ మండలం రాంపూర్ గ్రామంలో బక్రీద్ పండుగ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువకుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఇట్టి టోర్నమెంట్ కార్యక్రమాన్ని నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, మరియు ఎస్సై రమేష్ ల చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.ఈకార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి గారు, మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నాగన్న గారి వివేకవర్ధన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శరణప్ప,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగన్నగారి నరసింహారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు డైరెక్టర్ నరేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, మైనార్టీ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్.మంద సురేఖా రెడ్డికి సన్మానం

నాగర్ కర్నూల్ : మే 29 (ప్రజాజ్యోతి)

సురవరం ప్రతాపరెడ్డి 130 వ,జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రధానో ఉపాధ్యాయురాలు డాక్టర్.మంద సురేఖ రెడ్డిని మలుగు అంజయ్య "శతావధాని" సారథ్యంలో నిర్వహించిన "శతావధానం" లో ఘనంగా సన్మానించారు.ఆశువు పృచ్ఛకురాలిగా నేటి కాలంలో గో సంపద,ప్రకృతి వ్యవసాయ పంటలు, దేశవాళీ విత్తనాలు,వాడకపోవడం వల్ల,విష రసాయనాలతో పండించిన పంటలు,కొత్త వంగడాలతో సత్తువలేని తిండి కూరగాయలు,పండ్లు,ధాన్యాలు,వీటివల్ల అనారోగ్యాల బారిన పడుతూ ప్రకృతికి జీవ వైవిధ్యానికి తీవ్ర నష్టం జరుగుతుందని దీనివల్ల ఆరోగ్యభాగ్యం లేకుండా పసిపిల్లలు పెద్దలు జీవరాశులు-భూ-జల-వాయు కాలుష్యానికి గురవుతున్నారని ఈ అంశం మీద ఆశువు పృచ్ఛకురాలిగా పాల్గొన్నందుకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి,దైవజ్ఞ సరస్వతీ శర్ గోల్కొండ సాహిత్య కళా పీఠం అధ్యక్షుడు అర్ధ చంద్ర కాంత్ రెడ్డి,ప్రసిద్ధ కవి గంటా మనోహర్ రెడ్డి,శ్రీ బడేసాబ్,తదితరులు మంద సురేఖా రెడ్డిని ఘనంగా సన్మానం చేశారు.



# జీవో నెంబర్ 17 రద్దుకై మహా ధర్నాకు రండి కదలిరండి

## ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ కారంగి బ్రహ్మయ్య




**కొల్లాపూర్ మే 29 ప్రజా జ్యోతి**
తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకోవాలని లక్షల గొంతుకలతో ధర్నాను విజయవంతం చేయాలని విజ్ఞప్తి బడుగు బలహీన వర్గాల జాతి కుటుంబాల ఆవేదన. మన అందరి బతుకుల కోసం సామాజిక న్యాయం రిజర్వేషన్ ల పరిరక్షణ సమాన అవకాశాలు కొరకు పోరాడుదాం రండి కదలిరండి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కాంట్రాక్టర్ల కుటుంబాల కడుపు మీద కొట్టిన ప్రభుత్వాన్ని నిలదీద్దాం రండి కదలిరండి,ఈవిషయముపైన అందరూ ఆకలి మంటలతో అల్లాడుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలు అందరూ ఏకధాటిగా కలసి వచ్చి జీవో నెంబర్ 17ను తొలగించడానికి ఈనెల 30వ తేదీన హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్దా ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి లక్షలాది గొంతుకలై ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కాంట్రాక్ట కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా పోరాటానికి సిద్ధం కావాలి, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్, మరియు బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,హాజరవుతున్నారు. అందువలన మనందరం కలిసి సమాజంలో మన హక్కులను దోచుకుంటున్న అవినీతిపరులను తరిమి కొట్టడానికి సమయము వచ్చినది, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల బడుగు బలహీన వర్గాల ప్రజలు అందరూ కలిసి కట్టుగా ఇందిరాపార్కు వద్ద ఈ 30వ తేదీన జరగబోయే ధర్నాను విజయవంతం చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ కారంగి బ్రహ్మయ్య పిలుపునిచ్చారు.

# ప్రఖ్యాత ఉర్దూ కవి బషీర్ బద్ర్ మృతి



**నాగర్ కర్నూల్ : మే 29 (ప్రజా జ్యోతి)**
ఆధునిక "ఘజల్" ప్రపంచానికి కొత్త అందాన్ని అందించిన ప్రముఖ ఉర్దూ కవి బషీర్ బద్ర్ (91) కన్నుమూశారు.ఆయన మరణ వార్తతో సాహిత్య ప్రపంచం విషాదంలో మునిగిపోయింది. లక్షలాది అభిమానులు,కవులు,సాహిత్య ప్రియులు ఆయనకు నివాళులు అర్పించారు.ఆధునిక ఘజల్‌లో తన ప్రత్యేక శైలితో గుర్తింపు పొందిన బషీర్ బద్ర్,ఉర్దూ సాహిత్యానికి విశేష సేవలు అందించారు.సాహిత్య రంగంలో చేసిన కృషికి భారత ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రదానం చేసింది.

# విద్యార్థుల్లో నైపుణ్యాలు, పర్యావరణ చైతన్యం పెంపొందించడమే లక్ష్యం

## - ఘనంగా సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు



భూత్పూర్, మే 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ) పిఎం శ్రీ జెడ్పీ హెచ్ ఎస్ భూత్పూర్ పాఠశాలలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన 15 రోజుల సమ్మర్ క్యాంప్‌తో పాటు నెల రోజులుగా కొనసాగిన "సంకల్ప సిద్ధి" సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏ ఎం ఓ దూకుడు శ్రీనివాస్ విద్యార్థులతో ముచ్చటిస్తూ క్యాంప్ ద్వారా ఏమి నేర్చుకున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ క్యాంప్ ద్వారా విద్యార్థులు ఆడుతూ పాడుతూ విజ్ఞానం పొందారని తెలిపారు. పీఎం శ్రీ పాఠశాలల్లో వచ్చే సంవత్సరం సమ్మర్ క్యాంప్ రోజుల సంఖ్యను పెంచి నిర్వహిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇక్కడ నేర్చుకున్న నైపుణ్యాలను పాఠశాలలు పునఃప్రారంభమైన తర్వాత తమ తోటి విద్యార్థులకు కూడా నేర్పించాలని సూచించారు.పర్యావరణ వేత్త సుధాకర్ గుప్తా మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం ఎలా పెరుగుతోందో, దానిని నివారించడంలో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని ఉదాహరణలతో వివరించారు. ఎంఈఓ ఉషా ప్లాస్టిక్ వినియోగాన్ని ఎంతవరకు పరిమితం చేయాలో, దానిని సక్రమంగా ఎలా నిర్వర్తించాలో విద్యార్థులకు తెలియజేశారు. డీఎస్ ఓ శషీర్ ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంకల్ప సిద్ధి కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని సంవత్సరం పొడవునా కొనసాగించే ఆలోచన ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పద్మావతి, శ్రీలేఖ, రాంమోహన్, రాజేశ్వర్ రెడ్డి, సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా తమ అభిప్రాయాలను పంచుకుని, డ్యాన్సులు, పాటలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. క్యాంప్‌కు క్రమం తప్పకుండా హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న చెట్టు తొలగించిన తెలకపల్లి కానిస్టేబుల్స్

## -అభినందించిన ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్



**నాగర్ కర్నూల్ : మే 29 (ప్రజా జ్యోతి)**
గురువారం రాత్రి కురిసిన భారీ గాలి వర్షానికి నాగర్ కర్నూలు జిల్లా తెలకపల్లీ మండలం గౌరెడ్డి పల్లి రోడ్డులో భారీ వర్షం ఈదురు గాలులకు రోడ్డు కు అడ్డముగా పడిఉన్న చెట్లను తెలకపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న నైట్ బ్లూ కోర్ట్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు ప్రభాకర్, శ్రీను నాయక్ లు చెట్లను స్థానికుల సాయంతోతొలగించి వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సహాయక చర్యకు చేపట్టారు. దీనికిగాను నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ వారిని ప్రశంసించారు.

# బహుజన హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

## గుడిసె బాలయ్య ముదిరాజ్




రాజాపూర్, మే 29 ( ప్రజా జ్యోతి )
రాజాపూర్ మండలం దొండ్లపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో "హలో బీసీ ఎస్సీ ఎస్టీ -- చలో మహబూబ్‌నగర్" కార్యక్రమానికి సంబంధించి నాయకులు పిలుపునిచ్చారు. జూన్ 14న నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ నరసింహులు ముదిరాజ్, డిప్యూటీ సర్పంచ్ శివకుమార్, మాజీ వార్డు సభ్యులు లింగం, పి. నర్సింలు గౌడ్, జగదీష్ గౌడ్, రమేష్ ముదిరాజ్, రామకృష్ణ యాదవ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గుడిసె బాలయ్య ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు రాజకీయ, ఆర్థిక, విద్యా పరంగా అనేక రకాలుగా వెనుకబాటుకు గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభాలో అధిక శాతం ఉన్నప్పటికీ తగిన రాజకీయ ప్రాతినిధ్యం, హక్కులు, రిజర్వేషన్లు అందడం లేదని విమర్శించారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మహబూబ్‌నగర్ బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి యువత, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## చిద్విలాస్ రాఘవను పరామర్శించిన ఎమ్మెల్యే



జడ్చర్ల, మే 29 ( ప్రజా జ్యోతి )అనారోగ్యంతో కోలుకుంటున్న జడ్చర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వి. కృష్ణ కుమారుడు చిద్విలాస్ రాఘవను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. పట్టణంలోని కృష్ణ నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే చిన్నారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం రాఘవ ఆరోగ్యం మెరుగుపడుతున్నప్పటికీ మరికొన్ని నెలలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఎదగాలని, భవిష్యత్తులో ఉన్నత విద్యావంతుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే కృష్ణ సతీమణి శ్రీదేవికి ధైర్యం చెబుతూ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.
ఈ పరామర్శ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బి. రవిశంకర్, అశోక్ యాదవ్, ఎస్సీ సెల్ నాయకుడు యాదయ్య, వంశీచారి, ధ్రువబాదిమి, కుమ్మరి రాజు, చైతన్య చౌహన్, అనీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



గద్వాల మే 29(ప్రజా జ్యోతి):జోగులాంబ గద్వాల జిల్లా 27వ వార్డు ఎర్రమట్టి వీధి కాలనీకి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి బోయపాలెం నరసింహులు,సాలమ్మ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.27 వసంతాలు విజయవంతంగా పూర్తి చేసుకుని 28వ,వసంతంలోకి అడుగుపెడుతున్న ఈ శుభ సందర్భంగా,మీ దాంపత్య జీవితం ఇలాగే ఆనందంగా, అన్యోన్యంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు,మీరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వందేళ్లు కలసి జీవించాలని,మీ కుటుంబంపై ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని రామాంజనేయులు (చిన్న మధు) కోరారు.3

# 12వ రోజుకు చేరిన వీఓఏల సమ్మె

## -రూ.20 వేల కనీస వేతనం ఇవ్వాలి
## ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వానికి డిమాండ్

చిన్నంబావి, మే 29 (ప్రజాజ్యోతి)

చిన్నంబావి మండల పరిధిలోని తెలంగాణ ఐకేపీ వీఓఏల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 12వ రోజుకు చేరుకుంది. చిన్నంబావి మండల కేంద్రంలో నిర్వహించిన సమ్మెలో ఐకేపీ వీఓఏలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు బి. కురుమయ్య మాట్లాడుతూ.. వీఓఏలకు కనీస వేతనం రూ.20 వేలుగా నిర్ణయించాలని, ఉద్యోగులుగా గుర్తిస్తూ హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించి, సెర్ఫ్ ద్వారా ఐడీ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.వీఓఏలకు రూ.20 లక్షల వరకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించడంతో పాటు ట్యాబ్‌లు, నెట్ సదుపాయం అందించాలని కోరారు.



గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం అమలు చేయాలని, 58 జీవోను సవరించాలని, పని భారం తగ్గిస్తూ జాబ్ చార్ట్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎండలను సైతం లెక్కచేయకుండా వీఓఏలు పోరాటం కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శాంతయ్య, ఉపాధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి నర్సింహా, కోశాధికారి కృష్ణవేణి, సహాయ కార్యదర్శి కురుమయ్య, ఎస్. ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ జిల్లాలో మంత్రులు ఉత్తమ్, జూపల్లి పర్యటన

**– అజిలాపూర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన**

**-- ధాన్యం కొనుగోళ్లపై ఉన్నతస్థాయి సమీక్ష**

మహబూబ్ నగర్, మే 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ) నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గంలో కీలక సాగునీటి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడంతో పాటు ధాన్యం కొనుగోళ్లపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించనున్నారు.

పర్యటన షెడ్యూల్:

మధ్యాహ్నం 3 గంటలకు దేవరకద్ర మండలం అజిలాపూర్ గ్రామంలో రూ.32.05 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న “అజిలాపూర్ ఎత్తిపోతల పథకం” పనులకు మంత్రులు భూమిపూజ నిర్వహించనున్నారు.

ధాన్యం సేకరణపై సమీక్ష

శంకుస్థాపన అనంతరం మంత్రులు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ (ఐడీఓసీ) భవనానికి చేరుకుని మధ్యాహ్నం 3:50 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉమ్మడి జిల్లా పరిధిలోని మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్‌కర్నూల్, గద్వాల, వనపర్తి జిల్లాల వరి ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, మిల్లింగ్ ప్రక్రియ, గిడ్డంగుల లభ్యత తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు.

క్షేత్రస్థాయి పరిశీలన :

సమీక్ష సమావేశం అనంతరం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు జిల్లాలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ప్రభుత్వ గోదాములు, రైస్ మిల్లులను మంత్రులు పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా రైతులు, మిల్లు యజమానులతో మాట్లాడి సమస్యలను తెలుసుకోనున్నారు.

# మహిళా సంఘాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**– ఇందిరమ్మ చీరల పంపిణీలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

జడ్చర్ల, మే 29 ( ప్రజా జ్యోతి )

జడ్చర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఇందిరమ్మ చీరలను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారత, సంక్షేమం, స్వయం ఉపాధి అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. మహిళా సంఘాలు కుటుంబాల అభివృద్ధితో పాటు సమాజ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు.

జడ్చర్ల మున్సిపాలిటీలో గత పదేళ్లుగా నిలిచిపోయిన అభివృద్ధి పనులు తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో పట్టణం జలమయం అవుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారంగా స్టార్మ్ వాటర్ డ్రైనేజ్ నిర్మాణ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని, చిల్లర రాజకీయాలు చేయడం తన సంస్కృతి కాదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గతంలో తన ఫోన్‌తో పాటు తన మాతృమూర్తి, సతీమణి ఫోన్లను కూడా ట్యాంపరింగ్ చేసి నీచ రాజకీయాలకు పాల్పడ్డారని మాజీ ఎమ్మెల్యేపై విమర్శలు గుప్పించారు. మహిళా సంఘాల



ఆర్థికాభివృద్ధి కోసం జడ్చర్ల మున్సిపాలిటీలోని కావేరమ్మపేటలో ఐబీ గెస్ట్ హౌస్ పక్కన ఉన్న 2000 గజాల స్థలాన్ని మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసుకునేందుకు కేటాయించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా రాజాపూర్, మిడ్జిల్ మండలాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాలను కేటాయించాలని కూడా అభ్యర్థించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన కోసం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య భరోసాకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

**– లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



**జడ్చర్ల, మే 29 ( ప్రజా జ్యోతి )**

జడ్చర్ల మున్సిపాలిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన వివిధ మండలాల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన 25 చెక్కులను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసా కల్పిస్తోందన్నారు. అవసరమైన సమయంలో ప్రజలకు ప్రభుత్వం అండగా నిలవాలనే లక్ష్యంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమకు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

# మన్నూర్పల్లి తండాకు త్రాగునీటి సమస్యకు పరిష్కారం

(ప్రజా జ్యోతి ) మే 29గండీడ్ మండలంలోని మన్నూర్పల్లి తండాలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామ ప్రజలు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన తన నిధులతో బోర్ వేయించేందుకు చర్యలు చేపట్టారు. బోర్‌లో రెండు ఇంచుల నీరు రావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చొరవ ప్రశంసనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ నాయక్, మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, బీజేపీ నాయకులు చాకలి బాలయ్య, శివకుమార్, రాఘవేందర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

అడ్డాకుల, మే 29 ( ప్రజా జ్యోతి )

అడ్డాకుల మండల కేంద్రంలోని స్థానిక ఎంబీసీఎస్ చర్చిలో నిర్వహించిన నరేష్--రమ్య వివాహ మహోత్సవంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం ప్రేమ, ఆనందం, సౌభాగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల మాజీ జెడ్పీటీసీ నల్లమాది రాజశేఖర్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు మునగాలశెట్టి కిన్నెర దానియేలు దేవకర్ణ దంపతుల కుమారుడు నరేష్ వివాహ వేడుకకు పెద్ద సంఖ్యలో బంధువులు, స్నేహితులు హాజరయ్యారు. వివాహ మహోత్సవంలో మండల నాయకులు జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖాజాగోరి ఎంపీ ఆనందం, కేబీఆర్ గౌడ్, గాడిల ప్రశాంత్, దేవేందర్ రెడ్డి, కందూర్ రమేష్, బొడ్డు రమేష్, మేస్త్రి దానియేలు, కదిరి శ్రీనివాసులు, వినోద్, మహేష్ యాదవ్, ఎలిసారి బాలరాజు, నవీన్, మహేష్, బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.



# రూ.80 లక్షలతో ప్రభుత్వ పాఠశాల భవనానికి శంకుస్థాపన

## బాదేపల్లిలో నూతన ఎంపిపిఎస్ భవన నిర్మాణానికి భూమిపూజ

జడ్చర్ల, మే 29 ( ప్రజా జ్యోతి )
జడ్చర్ల మండల పరిధిలోని బాదేపల్లి పాతబజార్ హరిజనవాడలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ సహకారంతో రూ.80 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్) భవనానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి శుక్రవారం భూమిపూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ పాఠశాల భవన సమస్యను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అనంతరం అరబిందో ఫార్మా యాజమాన్యంతో చర్చలు జరిపి, సంస్థ సామాజిక బాధ్యత నిధుల కింద నూతన పాఠశాల భవన నిర్మాణానికి ముందుకు తీసుకువచ్చినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి కార్పొరేట్ సంస్థ తమ లాభాల్లో రెండు శాతం నిధులను సామాజిక బాధ్యత కింద సమాజ శ్రేయస్సు కోసం ఖర్చు చేయాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఈ నిధులను వినియోగిస్తే సమాజానికి మరింత మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న అరబిందో ఫార్మా సంస్థ యాజమాన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటి పునర్నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అరబిందో ఫార్మా సంస్థ రూ.4 కోట్ల ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చిందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇందులో భాగంగానే బాదేపల్లిలో రూ.80 లక్షల వ్యయంతో నూతన పాఠశాల భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆమోదంతో పాత భవనాన్ని తొలగించి కొత్త భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు.
అదేవిధంగా ఉరుకొండ మండలం గుడిగానిపల్లిలో రూ.1.20 కోట్ల వ్యయంతో మరో నూతన పాఠశాల భవన నిర్మాణానికి కూడా అరబిందో ఫార్మా సంస్థ ముందుకు వచ్చిందని తెలిపారు. రాబోయే రోజుల్లో హెటిరో ఫార్మా తదితర సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతుల ఏర్పాటు, వాటి నిర్వహణ బాధ్యతలు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ, మౌలిక వసతుల కొరత కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తే భవిష్యత్తులో వారు కూడా ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత ఉద్యోగాలు సాధించగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత, మండల విద్యాధికారి మంజులాదేవి, అరబిందో ఫార్మా కంపెనీ డీజీఎం జనార్ధన్ రెడ్డి, ఏజీఎం (సీఎస్ఆర్) ఆరుట్ల నరసింహ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన జర్నలిస్టులు

నాగర్ కర్నూల్ మే 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నల్లమల ప్రాంత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం ద్వారా తెలియజేశారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచన మేరకు శుక్రవారం హైదరాబాద్ సచివాలయంలోని మంత్రి చాంబర్‌లో కలిసి తమ సమస్యలను వివరించారు.
ఈ సందర్భంగా నల్లమల జర్నలిస్టులకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు హైదరాబాద్ వరకు ఉచిత బస్సు పాస్ సౌకర్యాన్ని విస్తరించాలని కోరారు. అలాగే అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్, బ్రహ్మగిరి కేంద్రాలకు అక్రిడేషన్ కార్డుల పునరుద్ధరణ కోసం ఆన్‌లైన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని, నియోజకవర్గ కేంద్రాల్లో గతం నుంచి కొనసాగుతున్న ఆర్సీ ఇన్‌చార్జి అక్రిడేషన్ కార్డులను యథావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. మన్ననూర్ ఐటిడిఏ కేంద్రానికి ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం అక్రిడేషన్లు మంజూరు చేయాలని, పత్రికల సర్క్యులేషన్‌కు సంబంధించిన 2.50 లక్షల నిబంధనను సడలించాలని కూడా మంత్రిని కోరారు. ఈ మేరకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అందించిన సిఫారసు లేఖను మంత్రికి సమర్పించారు. వినతిపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమస్యలను సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం జర్నలిస్టు



ప్రతినిధులు ఐఅండ్‌పీఆర్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ జగన్‌ను కలిసి నల్లమల జర్నలిస్టుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మన్ననూర్, బ్రహ్మగిరి కేంద్రాలకు అక్రిడేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన ప్రక్రియ పూర్తయ్యిందని, శనివారం లోగా ఆన్‌లైన్‌లో
అందుబాటులోకి తీసుకువస్తామని జాయింట్ డైరెక్టర్ తెలిపారు. మన్ననూర్, బ్రహ్మగిరి కేంద్రాలకు అక్రిడేషన్ కార్డుల పునరుద్ధరణకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, జర్నలిస్టు సంఘాల నాయకత్వానికి నల్లమల జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించి సిఫారసు లేఖ అందించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం రాష్ట్ర నాయకులు చందు నాయక్, నల్లమల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండయ్య, ప్రకాష్, లక్ష్మీపతి, బాలస్వామి, కర్నాటి శ్రీనివాసులు, బుచ్చయ్య పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలి : జిల్లా వ్యవసాయ అధికారి

– విత్తన డీలర్లకు ఖరీఫ్ సన్నద్ధత సమావేశం
మహబూబ్‌నగర్, మే 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి విత్తన డీలర్లకు సన్నద్ధత సమావేశాన్ని వ్యవసాయ సహాయ సంచాలకుడు బి. రాంపాల్ అధ్యక్షతన శుక్రవారం మహబూబ్‌నగర్ రైతు శిక్షణ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై డీలర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సన్నారకాల విత్తనాలు, నాణ్యమైన విత్తనం అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే సీడ్ నివేదికలు, రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, స్టాక్ బోర్డు నిర్వహణపై డీలర్లకు వివరించారు. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల కలిగే నష్టాలను వివరించి, పంటల వైవిధ్యీకరణపై అవగాహన కల్పించారు. వివిధ రకాల పంటల విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అధిక మోతాదులో యూరియా వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించిన ఆయన, ఎరువుల బుకింగ్ యాప్‌పై డీలర్ల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో హన్వాడ, మహమ్మదాబాద్, గండీడ్, కోయిల్కొండ మండలాల వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు పాల్గొన్నారు.




## అలంపూర్‌లో డంపింగ్ యార్డ్ నిర్మాణానికి భూమిపూజ



**అలంపూర్ మే 29(ప్రజా జ్యోతి):**
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్ మున్సిపాలిటీ కేంద్రంలో డంపింగ్ యార్డ్ నిర్మాణానికి నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పాల్గొన్నారు. మున్సిపాలిటీ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో అలంపూర్ పట్టణాన్ని పరిశుభ్రంగా, సస్యశ్యామలంగా తీర్చిదిద్దే లక్ష్యంతో డంపింగ్ యార్డ్ నిర్మాణానికి రూ.60 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పట్టణ పరిశుభ్రతకు ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ ను ప్రారంభించిన కలెక్టర్



నారాయణపేట ప్రతినిధి మే 29 ప్రజా జ్యోతి
కోటక్ మహీంద్రా బ్యాంక్ సీ ఎస్ ఆర్ కార్యక్రమం కింద ఇచ్చిన కొత్త అంబులెన్స్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక కలెక్టరేట్ ఆవరణలో శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోటక్ బ్యాంకు రీజినల్ హెడ్ శ్యామల ఘంటసాల, సర్కిల్ మేనేజర్ చందన్ ఫిలిప్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సత్య ప్రసాద్ , బ్రాంచ్ మేనేజర్ రాఘవేంద్ర గౌడ్ పాల్గొన్నారు.

## అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ మధుమోహన్

**ధరూర్ మే 29(ప్రజా జ్యోతి):**
ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మధుమోహన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ధరూరు మండలం భీంపురం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టిన ధాన్యం తడవకుండా టార్పాలిన్‌లతో కప్పి భద్రపరచాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు తేమ శాతాన్ని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలని కేంద్రాల ఇన్‌చార్జీలకు ఆదేశించారు. లారీల కొరత లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతుల ఖాతాల్లో సకాలంలో నగదు జమ అయ్యేలా ధాన్యం కొనుగోలు చేసిన రోజే ఓపీఎంఎస్‌లో వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. అలాగే గన్నీ సంచుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరూరు తహసీల్దార్ నందిని, కొనుగోలు కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

